# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 123 ప్రకాశం, సోమవారం 02- 02 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో


- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



సవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి

ప్రకాశం జిల్లా

Scanned with OKEN Scanner

**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా....**

పొదిలి పట్టణంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ,ని కలిసి జిల్లాలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి జిల్లా అధ్యక్షులు ముల్లా. మదర్ వలి..

వివరాలలోకి వెళితే..

మార్కాపురం జిల్లా కొత్తగా ఏర్పాటైన సందర్భంలో ప్రభుత్వ కార్యాలయాలలో దివ్యాంగులకు అనుకూలమైన వాతావరణం కల్పించవలసినగా కోరుకుంటున్నాము. జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం దివ్యాంగులకు ప్రతి ప్రభుత్వ కార్యాలయాలలో వారికి అనుకూలమైన సౌకర్యాలతో వీల్ చైర్లు మరియు ర్యాంప్ లు ఏర్పాటు చేసేవిధంగా తమరు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వవలసినదిగా కోరుకుంటున్నాము. అలాగే జిల్లాలోని దివ్యాంగులకు జి.ఒ.ఎమ్.ఎస్.నెం. 43 ప్రకారం వారికి రావలసిన అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను సకాలంలో అందేవిధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత జీ.వో. కాపీలను కూడా చూపించటం స్పందించిన శాసనసభ్యులు అన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి దివ్యాంగులకు అన్ని వసతులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది....

## అర్ధవీడు ప్రాంత వాసి రిజ్వానా గ్రూప్ 1 ఫలితాల్లో డీఎస్పీ గా ఎంపిక..

### హర్షాతిరేకాలు వ్యక్తం చేసిన అర్ధవీడు ప్రజలు.





**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా...** గిద్దలూరు నియోజకవర్గం అర్ధవీడు మండలంలోని అర్ధవీడు ప్రాంత వాసురాలు ఐన రిజ్వానా గ్రూప్ 1 ఫలితాల్లో డీఎస్పీ గా ఎంపిక అయ్యారు.తండ్రి హుసేనయ్య ఒంగోలులో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు.అర్ధవీడు కీర్తి శేషులు గాలిం సాహెబ్ మనుమరాలు.మేనమామ డాక్టర్ మస్తాన్ వలి ప్రభుత్వ డాక్టర్ గా కంభం అర్ధవీడు బేస్తవారపేట మండలాలలో విధులు నిర్వహించారు. ఇప్పుడు వైజాగ్ లో ఎండీ., డీఎం గా చేస్తున్నారు.తమ్ముడు సాఫ్ట్వేర్ ఇంజనీర్.....

## మార్కాపురం జిల్లా కలెక్టరెట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**క్రైమ్ కౌంటర్ న్యూస్.....**మార్కాపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు నేడుఒకప్రకటనలో తెలియజేశారు. సోమవారం మార్కాపురం కలెక్టరేట్ లో ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం2 గంటల వరకు ప్రజా సమస్య ల పరిష్కార వేదిక కార్యక్రమంనిర్వ హించడంజరుగు తుందనిఆయన చెప్పారు. మార్కాపురం జిల్లా లోని ప్రజలుఈ అవకాశాన్ని విని యోగించు కోవాలని ఆయన చెప్పారు. అర్జీదారులు తమ సమస్యలను స్పష్టంగా అర్జీల రూపంలో రాసుకొని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అధికారులకు ఇవ్వ వలసిందిగా ఆయన తెలియజేశారు.....

## సిఎం నారా చంద్రబాబుకు క్షమాపణ చెప్పాలి! ఎంపి మాగుంట



**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,**వైకాపా నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డితీవ్రంగా ఖండించారు. బాధ్యతాయుత రాజకీయ నాయకుడిగా వ్యవహరించాల్సిన వ్యక్తి , స్థాయి లేని వ్యక్తిగత దూషణలకు దిగడం, వైకాపా రాజకీయ సంస్కృతి ఎంత దిగజారిందో స్పష్టంగా చూపుతోందని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో విభేదాలు సహజమేనని, కానీ వ్యక్తిగత అవమానాలు, నీచ పదజాలం రాజకీయంగాఅంగీకరించదగినవి కావని ఆయన స్పష్టం చేశారు. అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలకు వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి కూడా ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.వైకాపా ఓటమి ప్రతిపక్షాల కుట్ర వల్ల కాదని, అది పూర్తిగా వారి అహంకారం, అదుపు లేని మాటలు, ప్రజా వ్యతిరేక విధానాల ఫలితమని వ్యాఖ్యానించారు. ప్రజలను,వ్యవస్థలను, రాజ్యాంగబద్ధ సంస్థలను, వ్యక్తులను దూషిస్తూ మాట్లాడటమే రాజకీయ బలం అన్న భ్రమ వైకాపా నేతల్లో బలంగా చోటు చేసుకుందని, అదే వారి రాజకీయ పతనానికి మూలకారణమైందన్నారు. అహంకారం, అసహనం , దూషణలు , ప్రజా వ్యతిరేకత , పార్టీ పతనం ఇదే వైకాపా రాజకీయ ప్రయాణమని ఆయన వివరించారు.

## మాజీ మంత్రి అంబటి రాంబాబు అరెస్టు అక్రమం



**క్రైమ్ కౌంటర్ న్యూస్..... మార్కాపురం జిల్లా......**యర్రగొండపాలెం శాసనసభ్యులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ వైయస్ఆర్సీపీ మాజీ మంత్రి అంబటి రాంబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కెపిహెచ్బి టెంపుల్ బస్ స్టాప్ లో ప్లకార్డులు పట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రకాశం జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు దొండేటి నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మరియు ఐటీ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ తిరుమల్ లడ్డు కల్తీ అయిందని విష ప్రచారం చేసిన కూటమినేతలు సిబిఐ దర్యాప్తులో కల్తీ నెయ్యి అనేది కేవలం ప్రచారం మాత్రమేనని తిరుమల లడ్డులో కల్తీ లేదని నిగ్గు తేల్చడంతో చివరికి కూటమి సర్కార్ ఫ్లెక్సీల ప్రచారాన్ని తెరపైకి తీసుకువచ్చి డైవర్షన్ పాలిటిక్స్ కి తెర లేపారని ఆ ఫ్లెక్సీలను తీసే కార్యక్రమంలో ప్రభుత్వం తమదేవుందని ధైర్యంతో ఆటవికంగా అంబటి రాంబాబు ఇంటిపై దాడులు చేశారని ఎమ్మెల్యే ధ్వజం ఎత్తారు. తిరుమల లడ్డు కల్తీ అయిందని దేవాలయం మెట్లు కడిగిన పవన్ కళ్యాణ్ ఈరోజు ఏ దేవాలయం మెట్లు కడుగుతారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో కూటమి సర్కార్ కి బుద్ధి చెప్తారని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ విభాగం ఉపాధ్యక్షులు మందపాటి హరీష్ రెడ్డి మరియు రాష్ట్ర ఐటీ విభాగం ఉపాధ్యక్షులు ఎద్దుల జనార్ధన్ రెడ్డి మరియు ప్రకాశం జిల్లా ఐటీ వింగ్ నాయకులు పాల్గొన్నారు....



**క్రైమ్ కౌంటర్ న్యూస్....మార్కాపురం జిల్లా..**మార్కాపురం పట్టణంలో.. నియోజకవర్గవైఎస్ఆర్సిపి సీనియర్ నేతఉడుముల కోటిరెడ్డి ,ని కలిసిన డాక్టర్ కనకదుర్గమా మేడంగారు అలాగే శ్రీ ఆరోగ్య హాస్పిటల్ డాక్టర్ కళ్యాణ్ కుమార్ రెడ్డి ,ని సందర్శించారు..

## క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేత -ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**వచ్చే ఏడాది జనవరి కల్లా కందుకూరు పట్టణంలో క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా పడమటి బలిజపాలెం యూత్ ఆధ్వర్యంలో గతనెల 23 తేదీన స్థానిక ఏఎంసి ప్రాంగణంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ మొదలైంది. ఆ పోటీలు ఆదివారం ముగిసాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అంద జేశారు ఎమ్మెల్యేగా తన గెలుపులో పట్టణ యువత కీలకంగా వ్యవహరించారని అన్నారు. వారికి ఏ సమస్య వచ్చినా తన సంపూర్ణ సహాయ సహకారాలను ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు కోసం యువకులు అనేకసార్లు తన దృష్టికి తీసుకువచ్చారని, వచ్చే ఏడాది జనవరి 23 లోకేష్ బాబు పుట్టినరోజు నాటికి కందుకూరులో క్రికెట్ గ్రౌండ్ తప్పక ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. లోకేష్ పుట్టినరోజు సందర్భంగా యువత ఇంత పెద్ద ఎత్తున పోటీలు నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ నిర్వాహకులను అభినందించారు. ఈ టోర్నమెంట్లో మొత్తం 28 జట్లు



పాల్గొనగా.. కందుకూరు పట్టణానికి చెందిన ఛాంపియన్స్ లెవెన్ జట్టు విన్నర్ గా నిలిచింది. విన్నర్స్ క్లబ్ టీం రెండో స్థానం సంపాదించింది. విన్నర్స్ జట్టుకు 55,516 రూపాయల నగదు, రన్నర్స్ జట్టుకు టిడిపి నాయకుడు తలతోటి మస్తాన్ 35,116 రూపాయల నగదు బహుమతిని గతంలో ప్రకటించగా. ఆ రెండు జట్లకు బహుమతులను అంద జేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, అల్లం వెంకటేశ్వర్లు, గొంది నరసింహారావు మరియు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## చదువుకునే అమ్మాయిలకు గుడ్ న్యూస్ జిల్లాలోబాలికలహాస్టల్



ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,బాలికల విద్యను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చింది. బడ్జెట్ ప్రసంగంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బాలికల వసతి గృహాలపై కీలక ప్రకటన చేశారు. దేశవ్యాప్తంగా ప్రతి జిల్లాలో బాలికల హాస్టల్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. బాలికల విద్యను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె చెప్పారు. సంప్రదాయ వైద్య పరిశోధనకు జామ్‌నగర్‌లో పరిశోధన కేంద్రం, మూడు ఆయుర్వేద ఆస్పత్రులు ఏర్పాటు చేయనున్నట్లు నిర్మలమ్మ ప్రకటించారు. ఆతిథ్యరంగంలో జాతీయ సంస్థ ఏర్పాటు చేయనున్నట్లు, 20 పర్యాటక ప్రాంతాల్లో పదివేల గైడ్‌లను నియమించనున్నట్లుతెలిపారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం



క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్ , పట్టణం లోని పెద్ద బజారు లో ఉన్న శ్రీ కోదండ రామాలయంలో మాఘ పౌర్ణమి సందర్భంగా ఆలయ అర్చకులు ఎంతో వైభవంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆదివారం నిర్వహించారు. ఆలయ అర్చకులు పవన్ అనిల్ స్వామి, పవన్ స్వామి సత్యనారాయణ స్వామి కన్నుల పండుగ అలంకరించారు. సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించడం వలన కలిగే మంచిని గూర్చి వివరించారు. అంతకుముందు శ్రీ కోదండ రామాలయశీలోఉత్సవమూర్తులకు అభిషేకం నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలను అన్న ప్రసాద వినియోగం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ మురారి శెట్టి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి మురారిశెట్టి శ్రీనివాసులు, భక్తులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రులకి రక్షణ కల్పించరా.. వైసిపి ఇన్చార్జిబుర్రా మధుసూదన్ యాదవ్



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ మాజీ మంత్రి అంబటి రాంబాబు , జోగి రమేష్, విడదల రజినిల పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు

బాబు పాలనలో ఏపీ జంగిల్ రాజ్ అయిపోయిందనీ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ లో పరిస్థితులు చూస్తుంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా ఖూనీ చేసిన తెలుగుదేశం ప్రభుత్వం నియంతృత్వ పాలనకు తెరతీసిందని అర్థమవుతుందనీ చెప్పారు. మాజీ మంత్రివిడదల రజిని, అంబటి రాంబాబులను జోగి రమేష్ ఆయన ఇంటిని టిడిపి గుండాలు ధ్వంసం చేశాయనీ తెలిపారు . ఈ విధ్వంసాన్ని చంద్రబాబు సమాధానం చెప్పాలనీ ఆయన కోరారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు ఉన్నాయాఇది ప్రజాస్వామ్యమా ఆటవిక పాలన? రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ రాష్ట్రాన్ని హింసకు కేరాఫ్ గా మారుస్తున్నారు. మాజీ మంత్రులకే రక్షణలేని పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## నాట్య కళాకారులకు ఎమ్మెల్యే ప్రశంసలు



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో స్థానం సంపాదించుకున్న కందుకూరుకు చెందిన నాట్య కళాకారులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం ఘనంగా సత్కరించారు. గత ఏడాది డిసెంబర్ 27వ తేదీన హైదరాబాదులో, భారతి ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కూచిపూడి కళావైభవం -2 కార్యక్రమం జరిగింది. దీనికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు హాజరయ్యారు. కాగా కందుకూరు పట్టణంలోని శ్రీ నటరాజ నాట్యమండలి సరస్వతి నిలయానికి చెందిన 16 మంది చిన్నారులు పోటీల్లో పాల్గొని అత్యద్భుతమైననృత్య ప్రదర్శన ఇచ్చారు.గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో స్థానం సంపాదించుకున్నారు. పట్టణములోని పామూరు రోడ్ లోఉన్నటిడిపి కార్యాలయంలో నాట్యమండలి నిర్వాహకులు తిరుమల శెట్టి వెంకట దత్తేశ్వరి, ప్రేమ్ కుమార్ చిన్నారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## లోహితా శ్రీ కు కందుకూరులో సన్మానం



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గఇన్చార్జికందుకూరు ,ఏపీపీఎస్సీ ఇటీవల విడుదల చేసిన గ్రూప్ – 2బి ఉద్యోగానికి లింగసముద్రం నివాసి ఎలుపాటి లోహిత శ్రీ ఎంపికైంది. ఈమేరకు ఆమెకు అమరావతిలో పోస్టింగ్ కేటాయించారు.పేద బీసీ రజక కులమునకు చెందిన ఈమె వేలాది మంది పాల్గొన్న పోటీ పరీక్షలో విజయం సాధించడం ప్రశంసనీయమని పలువురు అభినందించారు. ఇందులో భాగంగా రజక సంఘం ఆధ్వర్యంలో కందుకూరులోని పడమట రజక పాలెంలో ఆమెకు ఆదివారంసన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. చిట్యాల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు సత్కరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్డ్ ఎంపీడీవో మాలకొండయ్య ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర నాయకుడు కల్లగుంట మోహన్ రావు మాట్లాడుతూ పేద రజక కుటుంబానికి చెందిన లోహిత శ్రీ స్వశక్తితో ఎటువంటి కోచింగ్ లేకుండా మంచి ఉద్యోగం సాధించడం పలువురూ విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈమె తల్లిదండ్రులు సుజాత శ్రీనివాసులను కృషిని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో నేతలు భీమవరపు బుచ్చయ్య కౌన్సిలర్ బ్రహ్మయ్య కొచ్చర్ల పెదకొండయ్య,సిపిఐ మాలకొండయ్య రమణయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

## స్థానిక' ఎన్నికల్లో క్లీన్‌స?్వప చేయాల్సిందే

క్రైం కౌంటర్ న్యూస్ : కుప్పం, ఫిబ్రవరి 1 స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్‌స?్వప చేసితీరాలని పార్టీ శ్రేణులకు సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు లక్ష్య నిర్దేశం చేశారు. కుప్పం పర్యటనలో మూడో రోజైన ఆదివారం ఆయన శాంతిపురం మండలం తుమ్మిశిలో నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో పార్టీ పరిస్థితులు, నాయకత్వం పనితీరుపై సుదీర్ఘంగా సమీక్షించారు. 'పార్టీ పదవులన్నింటినీ సామాజికవర్గాల వారీగా సమతుల్యంగా ఇచ్చాం. మహిళల భాగస్వామ్యం 49 శాతం ఉంది. నాయకులు ఇంకా ప్రజల్లో మమేకం కావడం లేదు. పదవులిచ్చాం, ఇప్పుడు జాతకాలు చూస్తున్నాం. నేనేదైనా వ్యక్తుల గురించి సమాచారం అడిగితే వాళ్ల ముఖం కూడా తెలియదు సార్ అంటారు. ఇది పద్ధతి కాదు' అంటూ సున్నితంగా మందలించారు. ఎక్కడైనా అనర్హులకు పింఛన్లు వస్తుంటే రద్దుచేసి అర్హులకు ఇవ్వడం తమ బాధ్యతన్నారు. ఇటువంటి పొరపాట్లు సరిదిద్దుకోవాలంటే శ్రేణులు ప్రజల్లో ఉండాలని సూచించారు. ఎక్కడాలేని సంక్షేమం, అభివృద్ధి ఇక్కడ జరుగుతుంటే చెప్పుకొనే వారు లేకపోతే ఎలాగని నిలదీశారు. 'చేసిన పని చెప్పుకొన్నప్పుడే మనం ఏం చేస్తున్నామన్నది ప్రజలకు తెలుస్తుంది. అది జరిగితే శాశ్వతంగా టీడీపీ అధికారంలో ఉంటుంది. మీకూ శాశ్వతంగా గౌరవం దక్కుతుంది' అన్నారు.



## అంబటి దిష్టిబొమ్మ దహనం




కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,పట్టణంలోనీ బీపీఎస్ సెంటరులో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాలతో టీడీపీ శ్రేణులు ఆదివారం రాస్తారోకో చేపట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్ల మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై నిరసన తెలిపారు.అంబటి దిష్టిబొమ్మ దహనం చేసి ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అంబటిని రాజకీయాల నుంచి బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

## కందుకూరు బహుజన ఉద్యోగుల సంఘండివిజన్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,బహుజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జిల్లా జనరల్ సెక్రెటరీ మిడసల.నాగార్జున అధ్యక్షతన జనార్ధన్ స్వామి కళ్యాణమండపంలో ఆదివారం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులుతేళ్ల.అంజయ్యహాజరయ్యారు. ఈ సమావేశంలో కందుకూరు డివిజన్ కమిటీని ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మాల్యాద్రి డివిజన్ అధ్యక్షులు,సురేష్ డివిజన్ వర్కింగ్ ప్రేసిడెంట్,తలారి అశోక్ డివిజన్ సెక్రటరీ,పి. సౌజన్య డివిజన్ అసిస్టెంట్ సెక్రటరీడి చౌడయ్య డివిజన్ ట్రెజరర్లగా కమిటీనిఎన్నుకున్నారు.ఈ సమావేశంలో ప్రకాశం జిల్లా సభ్యులు ఆంజనేయులు , కందుకూరు డివిజన్ ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేశారు.

## న్యాయ చట్టాల పైఅవగాహన కార్యక్రమం



ఉలవపాడు క్రైశీకౌంటర్ ప్రతినిధి, ఉలవపాడు పోలీసు స్టేషన్ సమీపంలో సీఐ , ఎస్కే అన్వర్ భాషా, స్థానిక ప్రజలకు కొత్త న్యాయ చట్టాలపై అవగాహన ఆదివారం కల్పించారు. కొత్త చట్టాలలో నూతనంగా పొందుపరిచిన న్యాయ సూత్రాల నుగురించి అవగాహన కల్పించారు. ఈ ఎస్ ఐ సుబ్బారావు, సిబ్బంది కార్యక్రమంలో సుమారు 50 మంది స్థానికులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయుడు ఎన్టీఆర్ - ఎమ్మెల్యే ఇంటూరి



ఒంగోలు క్రైశీకౌంటర్ ప్రతినిధి,నగరంలో ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కళల పండుగ కార్యక్రమంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. మంత్రులు డోలా బాల వీరాంజనేయ స్వామి , గొట్టిపాటి రవికుమార్ , ఇతర నేతలతో కలిసి ఆయన వేదికపై ఆసీనులయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరావు మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల చెరగని జ్ఞాపకం అని, తెలుగుజాతి ఉనికిలో ఉన్నంతవరకు ఆ మహానుభావుడిని మరిచిపోదన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి పేరు మీద కళాపరిషత్ స్థాపించి, ప్రతి ఏటా ఆయన వర్ధంతి సందర్భంగా నాటక పోటీలు నిర్వహించటం గొప్ప విషయమన్నారు. 27 ఏళ్లుగా ఈ కళల పండుగను నిర్వహిస్తున్న ఒంగోలుమాజీ శాసనసభ్యులు ఈదర హరిబాబు ను పొగడ్తలతో ఆయన ముంచెత్తారు. ఒంగోలులోని తురకపాలెం ప్రాంత మహిళలు, చిన్నారులు ప్రదర్శించిన కోలాటాన్ని అతిథులు తిలకించి మెచ్చుకున్నారు.

# ఘనంగా మాచిదేవస్వామి జయంతి ఉత్సవం

**ఐక్యంగా ఉండండి అభివృద్ధి చెందండి – సిఐ మంగారావు**









**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి వైపు పయనించాలని గుడ్లూరు సర్కిల్ పోలీసు ఇన్స్పెక్టర్ మంగారావు అన్నారు. ప్రధానంగా ఐక్యంగా ఉంటూ పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఆయన రజకజన సమూహానికి సూచించారు.ఆదివారం కందుకూరులో మడివాళ మాచిదేవ స్వామి జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పడమట రజకపాలెం రజక సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పట్టణము నలుమూలల నుంచి రజకజనం భారీగా హాజరయ్యారు. ప్రధాన వీధుల్లో స్వామి చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు.కోలాటం ప్రదర్శించారు అనంతరం ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి చిట్యాల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సీఐ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్వామి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజలం చేశారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అభివృద్ధికి కులాలు అడ్డురావన్నారు. చిత్తశుద్ధి అంకితభావంతో కష్టపడి పనిచేస్తే ఏ వృత్తిలోనైనా రాణించవచ్చున్నారు.ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఉండాలన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి:

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రజక సంఘం నాయకులు కల్లగుంట మోహన్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బోట్లగూడూరు సంఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. రజకులకు రాష్ట్రవ్యాప్తంగా రక్షణ కల్పించాలన్నారు. ఇటీవల ఉద్యోగాలు పొందిన లోహిత శ్రీనీ అభినందించారు రజకులకు సబ్సిడీతో కూడిన రుణాలు మంజూరు చేయాలన్నారు. భీమవరపు బుచ్చయ్య మాట్లాడుతూ రజక నేతలు ఐలమ్మ, బాబాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.సిపిఐ మాలకొండయ్య రజకుల ఐక్యతకు చేపట్టాల్సిన సలహాలు వివరించారు. ఎంపీడీవోమాలకొండయ్య యువకులు ముందుకు రావాలన్నారు. చౌట పాలెం వెంకటేశ్వర్రావు ఎల్లమందయ్యలు పోటికలపూడి శ్రీనివాసరావు రజకుల జీవనశైలిలో మార్పు రావాలన్నారు. మనిషన్నవాడు మాయమైపోతున్నాడు అంటూ చేసిన గేయాలాపన ప్రేక్షకులను అలరించింది. ఈ కార్యక్రమంలో కె రమణయ్య ప్రచార కార్యదర్శి కొచ్చర్ల మాలకొండయ్య ట్రెజరర్ వెంకటరావు మాజీ కౌన్సిలర్ బ్రహ్మయ్య కొచ్చర్ల మాల్యాద్రి,ఆర్ వెంకటేశ్వర్లు, ఆంజనేయులు కండ్లగుంట శ్రీనివాసులు ఆర్ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు**,40 ఏళ్ల తర్వాత ఓ విశ్రాంత అధ్యాపకురాలు తమ పూర్వ విద్యార్థులకు పాఠాలు నేర్పారు. 85 ఏళ్ల వయసులో సైతం జీవిత చరమాంకములో ఉన్న ఆనాటి విద్యార్థులకు ఆరోగ్య నియమాలు పాటించాలని సూచించారు. వివరాల్లోకెళితే 1982ఎ85 కాలంలో ఇంటర్ బీకాం చదివిన విద్యార్థులు సుమారు 40 ఏళ్ల తర్వాత తిరిగి ఆదివారం కందుకూరులో ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఆదిత్య ఫంక్షన్ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులంతా ఒకటైనారు. ఈ సమావేశానికి టీచర్ పి శారదా దేవి అధ్యక్షత వహించారు .ఈ కార్యక్రమంలో ఆనాటి కామర్స్ లెక్చరర్ భవాని ఎకనామిక్స్ లెక్చరర్ నాగరాజులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మృతి చెందిన సహచరులకు శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం కాలేజీ వెళ్ళిన సుదీర్ఘకాలములో చోటు చేసుకున్న విద్యాభ్యాసము ఉద్యోగము వైవాహిక జీవితము కుటుంబ నేపద్యము పిల్లలు తదితర ఘట్టాలను ఒకరినొకరు పంచుకున్నారు. పలువురు వివిధ హోదాలో పనిచేసే విశ్రాంతి పొందారు. మరికొందరు త్వరలో రిటైర్మెంట్ కానున్నారు .ఈ సందర్భంగా లెక్చరర్ భవాని మాట్లాడుతూ గత స్మృతులను గుర్తు చేసుకున్నారు ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు మితాహారం తీసుకోవాలన్నారు.నిద్రకు అధిక సమయం కేటాయించాలన్నారు ఒత్తిడిని ఆదిగించాలన్నారు.అనంతరం కాలేజీకి వెళ్లి గత అనుభవాలు నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గోనుగుంట వేణు మధు గడ్డం మాలకొండయ్య శారదా దేవి శైలజ పద్మావతి ముప్పరాజు కృష్ణయ్య ముప్పరాజు బ్రహ్మయ్య కెవిఎస్ఎస్ రామారావు జి రమణయ్య గోలి లక్ష్మయ్య పంకమాలకొండయ్య కేసీహెచ్ రమణయ్య జి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ సంస్థల చైర్మన్ ప్రమాణస్వీకారం

## మేకపాటి శాంతి కుమారికు అభినందన కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి



**నెల్లూరు కంచర్ల మల్లికార్జునరావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**నగరంలోని పిచ్చిరెడ్డి కళ్యాణ మండపంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా ఆదివారం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థల చైర్మన్‌గా మేకపాటి శాంతి కుమారి అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్సీ జిల్లా అధ్యక్షులు బీద రవిచంద్ర,రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ కోటేశ్వర రావు ,ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ , ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి,తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, నగర మేయర్ రూప్ కుమార్ యాదవ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రూరల్ సమన్వయకర్త కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి , పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి , బీజేపీ నేత ఆంజనేయ రెడ్డి, పనబాక భూలక్ష్మి, లతో కలిసి పాల్గొన్న వివిధ పదవుల్లో ఉన్న టిడిపి నాయకులు అధికారులు తో కలిసి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొని, నూతనంగా బాధ్యతలనుస్వీకరించిన మేకపాటి శాంతి కుమారి నుశాలువాతో సత్కరించి అభినందనలను తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ,గ్రంథాలయ వ్యవస్థ సమాజానికి మేధోబలం అందించే కీలక కేంద్రాలుగా నిలుస్తాయని అన్నారు. విద్యార్థులు, యువత, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు గ్రంథాలయాలు దిక్సూచిలా మారాలని తెలిపారు. పుస్తక పఠనం ద్వారా వ్యక్తిత్వ వికాసం, విజ్ఞాన విస్తరణ జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నూతన చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన మేకపాటి శాంతి కుమారి గారు తన పదవికి వన్నె తీసుకువచ్చే విధంగా పనిచేయాలని, గ్రంథాలయాల అభివృద్ధికి వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఆకాంక్షించారు.గ్రంథాలయాలను ఆధునీకరించి,ప్రజలకు మరింత చేరువ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ అధికారులు,ప్రజాప్రతినిధులు,మేధావులు,వివిధ వర్గాల ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల విమర్శ



**క్రైం కౌంటర్ న్యూస్ , ఫిబ్రవరి 01** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర అన్యాయం జరిగిందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్డీయే ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక భాగస్వామిగా ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటంలో విఫలమయ్యారని, 50 లక్షల కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌లో ఏపీకి లభించింది గుండు సున్నా అని ఆమె విమర్శించారు. ఇది ఐదు కోట్ల ఆంధ్రులను దగా చేసిన బడ్జెట్ అని, రాష్ట్ర ఆత్మగౌరవాన్ని కేంద్రం అణగదొక్కిందని ఆరోపించారు.ఈ బడ్జెట్‌పై ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. “విభజన హామీలలో ఒక్కదానికీ దిక్కులేదు. ప్రత్యేక హోదా ఊసే లేదు. వెనకబడిన ఉత్తరాంధ్రకు, రాయలసీమకు ఎలాంటి భరోసా ఇవ్వలేదు. రాష్ట్ర జీవనాడి పోలవరానికి నిధులు కేటాయించకుండా జీవం తీశారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కనికరం చూపలేదు, కడప స్టీల్ ప్లాంట్ వైపు కన్నెత్తి చూడలేదు. మెట్రో రైలు, పారిశ్రామిక కారిడార్ల ప్రస్తావనే లేదు” అని షర్మిల దుయ్యబట్టారు.అమరావతి రాజధాని నిర్మాణంపై కేంద్రం తీరును ఆమె తప్పుబట్టారు. లక్ష కోట్ల రూపాయలతో నిర్మించాలనుకున్న రాజధానికి కేవలం రూ.1,500 కోట్ల అప్పు ఇప్పిస్తామనడం దారుణమని అన్నారు. విభజన చట్టం ప్రకారం రాజధాని నిర్మాణం కేంద్రం బాధ్యత కాదా అని ప్రశ్నించారు. గతేడాది ఇస్తామన్న రూ.15 వేల కోట్ల అప్పు ఏమైందని నిలదీశారు. పోలవరం ప్రాజెక్టుకు ఈ బడ్జెట్‌లో కేవలం రూ.3 వేల కోట్లు కేటాయించడంపై మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నట్లుగా ప్రాజెక్టు ఎత్తును 45.72 మీటర్లకు పెంచే ప్రతిపాదనను కేంద్రం పట్టించుకోలేదని, కేవలం 41.15 మీటర్లకే పరిమితం చేయాలని చూస్తోందని ఆరోపించారు. రూ.20 వేల కోట్ల పునరావాస ప్యాకేజీ కోసం ప్రాజెక్టును బలిపెడుతున్నారని, ఇంత జరుగుతున్నా కూటమి ప్రభుత్వం, ముఖ్యంగా పెద్దన్న పాత్ర పోషిస్తున్న చంద్రబాబు నోరు మెదపకపోవడం సిగ్గుచేటని షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతుంటే మౌనంగా ఉండటం ఆయన పాలనా తీరుకు నిదర్శనమని విమర్శించారు

# చంద్రబాబు జోలికొస్తే సహించేది లేదు

**క్రైం కౌంటర్ న్యూస్ :** అనకాపల్లి, ఫిబ్రవరి 1 తెలుగుదేశం అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై ఎవరు అనుచిత వ్యాఖ్యలు చేసినా సహించేది లేదని టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు స్పష్టం చేశారు. చంద్రబాబును, లోకేశ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి అంబటి రాంబాబు బేషరుతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆదివారం ఇక్కడ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, రాజకీయ పరంగా ఎవరైనా విమర్శించవచ్చని, కానీ వ్యక్తిగత దూషణలు, అసభ్యపదజాలం ఉపయోగించడం సరికాదన్నారు. వైసీపీ నాయకులు రాజకీయంగా టీడీపీని ఎదుర్కోలేక వ్యక్తిగత విమర్శలు, దూషణలకు పాల్పడుతున్నారన్నారు. చంద్రబాబునాయుడు రాష్ట్రం అభివృద్ధి కోసం అహరహం శ్రమిస్తుంటే.. వైసీపీ నాయకులు రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. భవిష్యత్‌లో రాంబాబే కాకుండా వైసీపీ నాయకులు ఎవరైనా టీడీపీ అధినేతపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. సమావేశంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయడు, సీనియర్ నాయకులు సత్యనారాయణ, కాయల మురళి, బాబీ, చెక్కల శ్రీను, శ్రీనివాస్ పాల్గొన్నారు. అంబటి దిష్టిబొమ్మ దహనంమాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగజగదీశ్వరరావు ఆధ్వర్యంలో ఇక్కడ మాజీ మంత్రి అంబటి రాంబాబు దిష్టిబొమ్మను టీడీపీ శ్రేణులు దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసీపీ హయాంలో తిరుమల వేంకటేశ్వరసామి లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసినట్టు సీబీఐ నియమించిన సిట్ నిర్ధారించిందని, దీంతో ఈ అంశాన్ని పక్కదారి పట్టించడానికి వైసీపీ నేత రాంబాబు, ముఖ్యమంత్రి చంద్రబాబును, మంత్రి లోకేశ్‌ను ఉద్దేశించి సభ్య సమాజం సిగ్గుపడేలా బూతులు మాట్లాడారని ఆరోపించారు.



1ఎన్‌పీ2: నర్సీపట్నం సీఐ గఫూర్‌కి ఫిర్యాదు చేస్తున్న టీడీపీ శ్రేణులు

ఫొటో:1ఎన్‌కేపీ4:నక్కపల్లి సీఐకు ఫిర్యాదు చేస్తున్న బోదిగల్లం సర్పంచ్ మున్నీసాబేగం, టీడీపీ నాయకులు అంబటి రాంబాబుపై ఫిర్యాదులునర్సీపట్నం, ఫిబ్రవరి 1 ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి అంబటి రాంబాబుపై టీడీపీ శ్రేణులు ఆదివారం పట్టణ సీఐ గఫూర్‌కి ఫిర్యాదు చేశారు. చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా టీడీపీ పట్టణ కార్యదర్శి లాలం మురళీకృష్ణ మాట్లాడుతూ, రాష్ట్రాభివృద్ధికి నిరంతరం కష్టపడుతున్న సీఎం చంద్రబాబుపై అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలు సరికాదని అన్నారు. గత ఎన్నికల్లో ఘోర ఓటమిని తట్టుకోలేక వైసీపీ నేతలు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రమణ, మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## నటసింహం పక్కన సూపర్ స్టార్.

తెలుగు చిత్ర పరిశ్రమ చరిత్రలో కొన్ని కాంబినేషన్లు వింటేనే ఒళ్లు పులకరిస్తుంది. ఒకరు మాస్ మంత్రానికి కేరాఫ్ అడ్రస్, మరొకరు గ్లామర్ అండ్ పర్ఫార్మెన్స్‌కు కేరాఫ్ అడ్రస్. ఆ ఇద్దరు అగ్ర హీరోలు ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే థియేటర్లు దద్దరిల్లిపోవడం ఖాయం. సీనియర్ హీరో ఎన్టీఆర్, ఏఎన్నార్ కాలం నుంచి నేటి తరం రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్ వరకు ఎన్నో క్రేజీ మల్టీస్టారర్ సినిమాలు బాక్సాఫీస్‌ను షేక్ చేశాయి. అయితే మనకు తెలియని విషయం ఏంటంటే.. ఒక స్టార్ డైరెక్టర్ తెలుగు తెరపై ఒక అద్భుతాన్ని ఆవిష్కరించాలని చూశారు. నటసింహాన్ని, సూపర్ స్టార్‌ని అన్నదమ్ములుగా చూపిస్తూ ఒక భారీ యాక్షన్ ఫ్యామిలీ డ్రామాను ప్లాన్ చేశారు. ఆ సినిమా గనుక పట్టాలెక్కి ఉంటే టాలీవుడ్ రికార్డులన్నీ గాలిలో కలిసిపోయేవి. ఇంతకీ ఆ క్రేజీ కాంబినేషన్‌ను సెట్ చేయాలని చూసిన ఆ దర్శకుడు ఎవరు? ఆ భారీ ప్రాజెక్ట్ ఎందుకు ఆగిపోయిందో తెలుసుకుందాం..

బ్లాక్ బస్టర్ కాంబో..

నందమూరి బాలకృష్ణ మాస్ ఇమేజ్‌ను శిఖరాగ్రానికి చేర్చిన దర్శకుల్లో బి.గోపాల్ పేరు ముందు వరుసలో ఉంటుంది. వీరిద్దరి కలయికలో వచ్చిన సినిమాలు టాలీవుడ్ ట్రెండ్‌ను మార్చేశాయి. 'లారీ డ్రైవర్', 'రౌడీ ఇన్‌స్పెక్టర్' నుంచి ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసిన 'సమరసింహారెడ్డి', 'నరసింహనాయుడు' వరకు వీరి బాండ్ ఎంతో స్ట్రాంగ్. బాలయ్య బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్టుగా హై ఓల్టేజ్ యాక్షన్ సీన్లను డిజైన్ చేయడంలో గోపాల్ దిట్ట. అయితే 'పల్నాటి బ్రహ్మనాయుడు' పరాజయం పాలవ్వడంపై ఆయన ఇప్పటికీ బాధపడుతుంటారు. అయినప్పటికీ బాలయ్యతో ఆయనకున్న అనుబంధం విడదీయలేనిది.

మరోవైపు సూపర్ స్టార్ మహేష్ బాబుతో బి.గోపాల్ 'వంశీ' అనే సినిమా చేశారు. బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఆశించిన విజయం సాధించకపోయినా, మహేష్ వ్యక్తిగత జీవితంలో ఇది చాలా ప్రత్యేకం. ఈ సినిమా షూటింగ్ సమయంలోనే హీరోయిన్ నమ్రతా శిరోద్కర్, మహేష్ మధ్య ప్రేమ చిగురించింది. అది కాస్తా పెళ్లి వరకు వెళ్లి నేడు వారు ఒక అద్భుతమైన జంటగా నిలిచారు. మహేష్ కెరీర్‌లో ఈ సినిమా ఒక ముఖ్యమైన మలుపు అని చెప్పవచ్చు. ఈ సినిమా తర్వాత మళ్ళీ గోపాల్‌తో మహేష్ పనిచేయలేదు.

మిస్సయిన మల్టీస్టారర్

బాలయ్య, మహేష్ బాబు.. ఈ ఇద్దరు స్టార్లతో ఒకే సినిమాలో మల్టీస్టారర్ ప్లాన్ చేశారు బి.గోపాల్. అన్నదమ్ముల మధ్య ఉండే సెంటిమెంట్, దానికి తోడు పవర్ ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో ఒక అద్భుతమైన కథను సిద్ధం చేసుకున్నారట. బాలయ్య అన్నగా, మహేష్ బాబు తమ్ముడిగా నటిస్తే థియేటర్లలో పూనకాలు రావడం ఖాయమని ఆయన నమ్మారు. దీని కోసం ఎంతో ప్రయత్నించినప్పటికీ, కొన్ని కారణాల వల్ల ఆ కాంబినేషన్ సెట్ కాలేదు. ఒకవేళ ఈ సినిమా వచ్చి ఉంటే 'సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు' కంటే ముందే ఒక బిగ్గెస్ట్ మల్టీస్టారర్ రికార్డుల్లో నిలిచిపోయేది.

ప్రస్తుతం బాలయ్య బాబు వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతున్నారు. 65 ఏళ్ల వయసులో కూడా కుర్ర హీరోలకు పోటీనిస్తూ బ్యాక్ టు బ్యాక్ హిట్లు అందుకుంటున్నారు. రీసెంట్‌గా వచ్చిన 'అఖండ' పర్వాలేదనిపించినా, ఆయన జోరు మాత్రం తగ్గలేదు. ఇక మహేష్ బాబు విషయానికి వస్తే.. రాజమౌళి దర్శకత్వంలో 'వారణాసి' అనే పాన్ వరల్డ్ సినిమాతో బిజీగా ఉన్నారు. రుద్ర అనే పవర్ ఫుల్ పాత్రలో మహేష్ నటిస్తుండగా, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తోంది. 2027లో రాబోతున్న ఈ సినిమాపై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలయ్య, మహేష్ బాబు ఒకే సినిమాలో కనిపిస్తే చూడాలని ఇప్పటికీ కోట్లాది మంది అభిమానులు కోరుకుంటున్నారు. బి.గోపాల్ కన్న ఆ కల ఎప్పటికైనా నిజమవుతుందో లేదో కాలమే నిర్ణయించాలి.





## అసలు రోజుకు ఎన్ని కప్పుల కాఫీ తాగాలి?

కాఫీని మితంగా తాగడం వల్ల శరీరానికి ఔషధంలా పనిచేస్తుంది. కాఫీలోని కెఫిన్ మెదడును ఉత్తేజపరుస్తుంది. మగతను దూరంగా ఉంచుతుంది. కాఫీని మితంగా తాగడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. కాఫీ కాలేయం నుంచి విషాన్ని బయటకు పంపి, కొవ్వు కాలేయ సమస్యను తగ్గిస్తుంది. కాఫీ శరీరంలో జీవక్రియ వేగాన్ని పెంచుతుంది. ఇది కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. పరిశోధన ప్రకారం బ్లాక్ కాఫీ టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం రోజుకు 2 కప్పుల కాఫీ తాగడం సురక్షితం. ఆరోగ్యకరమైన వ్యక్తి రోజుకు 400 మిల్లీగ్రాముల కంటే ఎక్కువ కెఫిన్ తీసుకోకూడదు. ఒక కప్పు కాఫీలో దాదాపు 100 మిల్లీగ్రాముల కెఫిన్ ఉంటుంది. కాబట్టి ఒక రోజులో రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగవచ్చు.

అయితే ఇందుకు భిన్నంగా రోజుకు 4-5 కప్పుల కంటే ఎక్కువ కాఫీ తాగితే అది తీవ్రమైన పరిణామాలను కలిగిస్తుంది. అధికంగా కాఫీ తాగడం వల్ల చేతులు, కాళు ్ళ నిరంతరం వణకడం లేదా చిరాకు వంటి సమస్యలను కలిగిస్తుంది. అలాగే కెఫిన్ రక్తపోటులో అకస్మాత్తుగా పెరుగుదలకు కారణమవుతుంది. దానితో పాటు, కాఫీ వల్ల కలిగే అతిపెద్ద సమస్య రాత్రి సమయానికి నిద్రపోలేకపోవడం. అలాగే కాఫీ కడుపు రుగ్మతలకు కారణమవుతుంది. ఎక్కువ కాఫీ పిత్తాన్ని పెంచుతుంది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య కాఫీ తాగడం చాలా ప్రభావవంతంగా ఉంటుంది. కానీ సాయంత్రం 4 గంటల తర్వాత కాఫీ తాగకపోవడమే మంచిది. కాఫీలోని కెఫిన్ శరీరంలో 12 గంటలకు పైగా ఉంటుంది. మీరు ఒకవేళ సాయంత్రం సమయంలో కాఫీ తాగితే, అది రాత్రి నిద్రకు భంగం కలిగిస్తుంది. దీని వల్ల మీకు మరుసటి రోజు మొత్తం అలసిపోయినట్లు అనిపిస్తుంది.

గమనిక: ఇక్కడ అందించిన సమాచారం సాధారణ అవగాహన కోసం మాత్రమే. మేము వాటిని నిర్ధారించడం లేదు. అధిక సమాచారం కోసం వైద్య నిపుణుడిని సంప్రదించండి.



## రోజులో ఒక వ్యక్తి ఎంత నెయ్యి, నూనె తీసుకోవాలి?

నెయ్యి, నూనె లేకుండా భారతీయ ఆహారం అసంపూర్ణంగా భావిస్తారు. ఈ రెండూ భారతీయ ఆహారంలో అత్యంత ముఖ్యమైన భాగాలుగా పరిగణిస్తారు. భారతీయ వంటశాలలలో నెయ్యి, నూనె రెండూ మూడు భోజనాలలో ఉపయోగిస్తారు. ప్రతి ఇంట్లో వంట కోసం నూనెను ఉపయోగిస్తారు. రోటీ, కూరగాయలు, పప్పులకు కూడా నెయ్యిని కలుపుతారు. కొంతకాలం పాటు వాణిజ్య నెయ్యిని హానికరమని ప్రజలు భావిస్తారు. కానీ ఇంట్లో తయారుచేసిన దేశీ నెయ్యి చాలా ఆరోగ్యకరమైనదని ప్రజలు భావిస్తారు. దానిని వారి ఆహారంలో విస్తృతంగా ఉపయోగిస్తారు.గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌లోని ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ డాక్టర్ ప్రవీణ్ చంద్ర ఇటీవలి ఇంటర్వ్యూలో, భారతీయులు ఎంత నెయ్యి, ఎంత నూనె తీసుకోవాలో వివరించారు. అలాగే గుండె ఆరోగ్యానికి మంచిదా కాదా అని కూడా వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన నెయ్యి, నూనె పరిమాణం గురించి చర్చించారు. సాధారణంగా భారతీయ సాంప్రదాయంలో నెయ్యి, నూనెలను ఎక్కువగా తీసుకుంటారని, పుట్టినరోజు, వివాహం లేదా ఒక కార్యక్రమాల్లో వీటి వాడకం ఎక్కువగా ఉంటుందన్నారు. గతంలో ప్రత్యేక సందర్భాలలో సంవత్సరానికి ఐదు నుండి ఆరు సార్లు మాత్రమే వేయించిన ఆహారాన్ని తినేవారు. ఇతర రోజులలో, ప్రజలు సాత్విక లేదా పచ్చి ఆహారాన్ని తినేవారు. నెయ్యి, నూనెలను ఎక్కువగా తీసుకోవడం వల్ల గుండె జబ్బులు పెరిగిపోయాయని అన్నారు.

నూనె, నెయ్యి గుండె ఆరోగ్యానికి మంచిదా?

దేశీ నెయ్యి, కూరగాయల నూనె మంచివని, కానీ అవి హైడ్రోజనేటెడ్ కాకపోతే మాత్రమే అని డాక్టర్ వివరించారు. ఏదైనా నూనెను హైడ్రోజనేషన్ చేయడం వల్ల ధాన్యంలా, తెల్లగా మారుతుంది. ఇది అనారోగ్యకరమైనది.

ఒక రోజులో ఒకరు ఎంత నెయ్యి తినవచ్చు?

డాక్టర్ ప్రవీణ్ చంద్ర ప్రకారం, మీరు రోజంతా 1 నుండి 2 టీస్పూన్ల నెయ్యిని తీసుకోవచ్చు. ఉదాహరణకు ఒక టీస్పూన్ నెయ్యి, ఒక టీస్పూన్ నూనె. కూరగాయల నూనెలు ఆరోగ్యకరమైనవిగా పరిగణిస్తారు. కానీ జంతువుల కొవ్వుతో తయారు చేసిన నూనెలు హానికరమైనవి. ఎందుకంటే అవి అధిక మొత్తంలో సంతృప్త కొవ్వును కలిగి ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్‌ను పెంచే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని తెలిపారు.

గుండెపోటు మరణ గణాంకాలు:

గుండెపోటు కేసులు పెరుగుతున్న రేటు చాలా ఆందోళనకరంగా ఉంది. 2022లో నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (చీజ=దీ) భారతదేశంలో గుండెపోటు మరణాలపై డేటాను నివేదించింది. 70 శాతం గుండెపోటు మరణాలు 30 -- 60 సంవత్సరాల మధ్య సంభవించాయని పేర్కొంది. 2022లో, 32,457 మరణాలు సంభవించాయని నివేదికలు చెబుతున్నాయి.

## పాక్ బుద్ధి మారదు..

అండర్-19 వరల్డ్ కప్ 2026లో భాగంగా భారత్ పాకిస్థాన్ జట్ల మధ్య జరిగిన హై వోల్టేజ్ మ్యాచ్‌లో ఒక అనూహ్య ఘటన చోటుచేసుకుంది. పాకిస్థాన్ మాజీ కెప్టెన్, ప్రస్తుత అండర్-19 జట్టు మెంటార్ సర్ఫరాజ్ అహ్మద్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. లైవ్ మ్యాచ్ జరుగుతుండగా డ్రెస్సింగ్ రూమ్ పరిసరాల్లో ఆయన మొబైల్ ఫోన్ వాడుతున్న ఫోటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఐసీసీ సీరియస్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

అండర్-19 ప్రపంచకప్ సూపర్-6 దశలో భారత్, పాకిస్థాన్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్ కేవలం ఆటపరంగానే కాకుండా, మైదానం వెలుపల జరిగిన కొన్ని పరిణామాల వల్ల కూడా వార్తల్లో నిలిచింది. పాక్ జట్టుకు మెంటార్‌గా ఉన్న సర్ఫరాజ్ అహ్మద్, మ్యాచ్ మధ్యలో మొబైల్ ఫోన్ వాడుతూ కెమెరా కంటికి చిక్కారు. అంతర్జాతీయ క్రికెట్ నిబంధనల ప్రకారం.. మ్యాచ్ జరుగుతున్న సమయంలో క్రీడాకారులు లేదా కోచింగ్ సిబ్బంది ఎవరూ కూడా కమ్యూనికేషన్ పరికరాలను (ఫోన్లు, ఐప్యాడ్లు) ఉపయోగించకూడదు. ఈ ఫోటో వైరల్ అవ్వడంతో అసలు సర్ఫరాజ్ కు ఫోన్ వాడే అనుమతి ఎవరు ఇచ్చారు? అంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు.

క్రికెట్‌లో అనే నిబంధన చాలా కఠినంగా ఉంటుంది. మైదానంలోని డ్రెస్సింగ్ రూమ్, డగౌట్, అంపైర్ల గదులు, భోజన ప్రాంతాలన్నీ ఈ పరిధిలోకి వస్తాయి. ఈ ప్రదేశాల్లోకి ప్రవేశించాలంటే ప్రత్యేకమైన అక్రిడిటేషన్ కార్డు ఉండాలి. ముఖ్యంగా అవినీతి నిరోధక శాఖ పర్యవేక్షణలో ఉండే ఈ ఏరియాలో మొబైల్ ఫోన్ల వాడకం పూర్తిగా నిషేధం. ఒకవేళ అత్యవసర పరిస్థితి ఉంటే, ఐసీసీ అధికారుల అనుమతితో మాత్రమే ల్యాండ్‌లైన్ ఉపయోగించాలి. సర్ఫరాజ్ అహ్మద్ నేరుగా మొబైల్ వాడుతూ కనిపించడం ఐసీసీ యాంటీ కరప్షన్ కోడ్ కింద నేరంగా పరిగణించబడే అవకాశం ఉంది.గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు ఐసీసీ కఠిన చర్యలు తీసుకుంది. సర్ఫరాజ్ వంటి సీనియర్ ఆటగాడు ఇలాంటి తప్పు చేయడం ఇప్పుడు పాకిస్థాన్ క్రికెట్ బోర్డును ఇరకాటంలో నెట్టింది. కొందరు సోషల్ మీడియా యూజర్లు దీనిని మ్యాచ్ ఫిక్సింగ్ కోణంలో కూడా విమర్శిస్తున్నారు, అయితే అది నిరూపితం కాలేదు. కానీ, నిబంధనలను ఉల్లంఘించినందుకు గానూ సర్ఫరాజ్‌కు భారీ జరిమానా విధించడంతో పాటు, కొన్ని మ్యాచ్‌ల పాటు నిషేధం విధించే అవకాశం కూడా ఉంది. ఐసీసీ ఈ విషయంపై విచారణ చేపట్టినట్లు సమాచారం.



## వరల్డ్ కప్ లో అదిరిపోయే ట్విస్ట్.

ఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంక వేదికలుగా ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ 2026కు ముందే క్రికెట్ ప్రపంచంలో పెను ప్రకంపనలు మొదలయ్యాయి. ఈ మెగా టోర్నీలో తమ జట్టు పాల్గొంటుందని ప్రకటించిన పాకిస్థాన్ ప్రభుత్వం, ఫిబ్రవరి 15న కొలంబోలో టీమిండియాతో జరగాల్సిన హై వోల్టేజ్ మ్యాచ్‌ను మాత్రం బాయ్‌కాట్ చేస్తున్నట్లు ప్రకటించి అందరినీ షాక్‌కు గురిచేసింది. ఈ నిర్ణయం వెనుక రాజకీయ కారణాలతో పాటు ఐసీసీపై నిరసన కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

టీ20 ప్రపంచకప్ 2026 ప్రారంభానికి కేవలం కొద్ది రోజుల ముందే పాకిస్థాన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం క్రికెట్ వర్గాల్లో వేడి పుట్టిస్తోంది. భారత కాలమానం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం పాక్ ప్రభుత్వం అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేసింది. దాని ప్రకారం.. పాకిస్థాన్ క్రికెట్ జట్టు శ్రీలంకలో జరిగే గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లన్నీ ఆడుతుంది కానీ, ఫిబ్రవరి 15న టీమిండియాతో జరిగే మ్యాచ్‌లో మాత్రం ఫీల్డ్‌లోకి అడుగుపెట్టదు. దీనికి ప్రధాన కారణం ఐసీసీ ఇటీవల తీసుకున్న ఒక నిర్ణయం. భద్రతా కారణాల దృష్ట్యా భారత్ లో తమ మ్యాచ్‌లు ఆడలేమని బంగ్లాదేశ్ మొండికేయగా, ఐసీసీ వారిని టోర్నీ నుంచి తొలగించి స్కాట్లాండ్‌ను చేర్చుకుంది. ఈ విషయంలో బంగ్లాదేశ్‌కు మద్దతుగా పాక్ ఈ బహిష్కరణ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

ఈ నిర్ణయం వల్ల పాకిస్థాన్‌కు భారీగా పాయింట్ల నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఐసీసీ నిబంధనల ప్రకారం.. ఒక జట్టు మ్యాచ్ ఆడటానికి నిరాకరిస్తే, ఆ మ్యాచ్‌ను ఓటమిగా పరిగణిస్తారు. తద్వారా భారత్‌కు కష్టపడకుండానే రెండు పాయింట్లు లభిస్తాయి. అయితే ఇక్కడ అసలు నష్టం పాయింట్ల కంటే ఆర్థికపరంగానే ఎక్కువగా ఉంటుంది. భారత్ పాక్ మ్యాచ్ అంటే ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల ఆదాయం వస్తుంది. బ్రాడ్‌కాస్టర్లు మరియు స్పాన్సర్లు ఈ ఒక్క మ్యాచ్ కోసమే కోట్లాది రూపాయలు కుమ్మరిస్తారు. పాక్ గనుక ఈ మ్యాచ్ ఆడకపోతే ఐసీసీకి దాదాపు 38 మిలియన్ డాలర్ల (సుమారు రూ.315 కోట్లు) మేర నష్టం వాటిల్లుతుందని అంచనా.

మరోవైపు, ఈ బహిష్కరణ వల్ల పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కూడా తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి రావచ్చు. ఐసీసీ నుంచి వచ్చే వార్షిక ఆదాయ వాటాను నిలిపివేయడం లేదా భవిష్యత్తులో పాక్ వేదికగా జరిగే టోర్నీలపై నిషేధం విధించే అవకాశం ఉందని క్రీడా విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే పాక్ కెప్టెన్ సల్మాన్ ఆగా, బృందం శ్రీలంకకు బయలుదేరడానికి సిద్ధంగా ఉన్నారు. మరి చివరి నిమిషంలో ఐసీసీ మంతనాలు జరిపి పాక్ ప్రభుత్వాన్ని ఒప్పిస్తుందా? లేక ఈసారి భారత్-పాక్ మధ్య జరిగే మజాను ఫ్యాన్స్ మిస్ అవ్వాల్సిందేనా? అనేది వేచి చూడాలి.




Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com